A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 196 శుక్రవారం మార్చి 01- 2024 పేజీలు 4. వేల :4 /

# సంచలన విషయాలు బయటపెట్టబోతున్న వైయస్ సునీత రెడ్డి.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఫిబ్రవరి 29:

వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత శుక్రవారం ఢిల్లీలో ప్రెస్ మీట్ పెడుతున్నారు. ఢిల్లీలోని కానిస్టిట్యూషనల్ క్లబ్ లో ప్రె శుక్రవారం ఉదయం పదకొండు గంటలకు ప్రెస్మీట్ ఏర్పాటు చేశారు.తెలుగుమీడియాతో పాటు జాతీయ మీడియాను కూడా ఆహ్వానించారు. తన తండ్రి హత్యకు సంబంధించిన కుట్రదరులెవరు అన్న అంశంపై కొన్ని కీలక విషయాలను.. కొన్ని డాక్యుమెంట్లను ఆమె బయట పెట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. తన తండ్రిని హత్య చేసిన నిందితులు, కుట్రదారులకు శిక్ష పడేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికి ఐదేళ్లు దాటిపోయినా ఆమె పోరాటం ఆగలేదు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు ముందుకు సాగకపోవడంతో హైకోర్టుకు వెళ్లి.. సీబీఐ విచారణకు ఆదేశాలు తెచ్చుకున్నారు. అయినా కుట్రదారులెవరో ఇంత వరకూ బయటపడలేదు. ఈ మధ్య కాలంలో ఎన్నో ట్విస్టులు ఈ కేసులో చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంది. సీబీఐ విచారణ కూడా ఆగిపోయింది. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశానికి సంబంధించి సుదీర్ఘ విచారణ తర్వాత హైకోర్టు అవినాష్ రెడ్డికి ముందస్తు మెయిల్ మంజూరు చేసింది. ప్రతి శనివారం సిబిఐ ముందు హాజరుకావాలని షరతు విధించింది. ఈ మేరకు ప్రతివారం అవినాష్ రెడ్డి సిబిఐ ముందు హాజరవుతున్నారు. అయితే ఇప్పుడు నర్రెడ్డి సునీతారెడ్డి ఎలాంటి విషయాలు ప్రెస్ మీట్‌లో బయట పెడతారన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సమయంలో సునీతారెడ్డి బయట పెట్టబోయే అంశాలు సంచలనాత్మకం అయ్యే అవకాశం ఉంది

# వైసీపీ నేతలను కన్ఫ్యూజన్ చేస్తున్న వై నాట్ 175 నినాదం.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 29:

వైనాట్ 175 అనే జగన్ నినాదం ఆ పార్టీ నేతలు కాన్ఫిడెన్స్ ను క్రియేట్ చెయ్యకపోగా కన్ఫ్యూజన్లోకి నెట్టుతుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గమనించిన కూడా తమ పార్టీ అధినేత అదే నినాదాన్ని పార్టీ శ్రేణులపై రుద్దడంపై పార్టీ శ్రేణుల్లో చాలామంది అసహనంతో ఉన్నారు.సోమవారం రోజు మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే కార్యక్రమంలో కూడా జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా 174 స్థానాల్లో మనం విజయం సాధిస్తాం అని చెప్పడంతో పార్టీ శ్రేణులన్నీ ఒక్కసారిగా అసహనానికి గురైనట్టుగా తెలుస్తుంది. టిడిపి జనసేన కూటమితో ఇప్పటికే బీజేపీ కలుస్తున్న నేపథ్యంలో వై నాట్ 175 మాట పక్కన పెడితే కనీసం మళ్ళీ అధికారంలోకి వస్తామన్న అనుమానాలు పార్టీ శ్రేణులే వ్యక్తం చేస్తున్నాయి. వాస్తవాలకు దగ్గరగా ఉన్న నినాదాలు పెట్టుకుంటే పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహం ఉంటుందని ఇలా వాస్తవానికి దరిదాపుల్లో కూడా లేని నినాదంతో ప్రజల్లోకి ఎలా వెళ్లాలని పార్టీ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నాయి.

ఇప్పటికే వై నాట్ 175 నినాదంపై ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తున్న నేపథ్యంలో అయినా గాని తమ పార్టీ అధినేత ఇదే నినాదాన్ని భుజాలపై వేసుకొని జనాల్లోకి వెళ్లాలని సూచించడంపై వైసీపీ నేతలు గందరగోళానికి గురవుతున్నారు. పార్టీని ఎలా అయినా అధికారంలోకి వస్తుంది అని చెప్పడం వేరు కానీ ప్రతిపక్ష పార్టీలకు ఒక్క సీటు కూడా రాదని చెప్పటం కాస్త అతిశయోక్తిగానే ఉందని ఇలాంటి నినాదాలు పార్టీకి పాజిటివ్ బూస్టింగ్ ఇవ్వకపోగా నెగిటివ్ బూస్టింగ్ ఇస్తాయని అభిప్రాయపడుతున్నాయి. వైసిపి శ్రేణులు సోమవారం రోజు జరిగిన సమావేశంలో కూడా జగన్మోహన్ రెడ్డి 175 స్థానాలు వైసీపీ జెండా ఎగురుతుందని ప్రస్తుతం



ఎవరైతే ఇన్చార్జిలను ప్రకటించాము ఆ ఇన్చార్జిలు అభ్యర్థులు కాకపోవచ్చు అని చివరి నిమిషంలో అభ్యర్థులను మార్చే అవకాశాలు కూడా ఉన్నాయని పార్టీ విజయాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకున్న దానికి తగినట్టుగా అందరూ సహకరించాలని పార్టీ కేడర్ కు సూచించినట్టుగా తెలుస్తుంది.

మరొకవైపు ఇప్పటి వరకు విడుదల చేసిన 8 జాబితాలో ఇన్చార్జులుగా ప్రకటించిన వాళ్లు ఇప్పటివరకు తామే అభ్యర్థులమని అనుకున్నారు. కానీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలతో ఇప్పుడు ఇన్చార్జిలుగా తమ పేరు వచ్చినప్పటికీ కూడా తమకి సీటు వస్తుందా లేదా అన్న ఆందోళనలో ప్రస్తుతం ప్రకటించిన అభ్యర్థులు కూడా ఉన్నారు. మరొకవైపు సీటు రాదేమో అనుకొని నిరుత్సాహపడ్డ మరి కొంతమంది నేతలు మళ్లీ సీఎం ఓలో తమ ప్రయత్నాలు తమ లాభంగా చేసుకుంటున్నారు వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందా రాదా అనే మాట పక్కన పెడితే ప్రస్తుతానికి తమకి సీటు దక్కితే చాలున అభిప్రాయంలో పార్టీ క్యాడర్ ఉన్నట్టుగా తెలుస్తుంది. మరో వైపు జనసేన టిడిపి కూటమిలో బిజెపి చేరడం కచ్చితంగా అది తమ పార్టీకి నెగిటివ్ పరిణామాన్ని తీసుకొస్తుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

తాజా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తూ తమ పార్టీ నినాదాలు పెట్టుకోవాలి కానీ ఇలా ఒంటెద్దు పోకడలుగా నినాదాలు పెట్టుకోవడం ఏంటని సోమవారం రోజు జరిగిన మీటింగ్ తర్వాత కొంత మంది నేతలు గుసగుసలాడుకున్నట్టుగా తెలుస్తుంది. వై నాట్ 175 పార్టీ నేతల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయకపోగా పార్టీ క్యాడర్ని కన్ఫ్యూజ్ కి నెట్టుతుందంటంలో ఎటువంటి సందేహం లేదంటున్నారు ఆ పార్టీలో ఉన్న నేతలు ఇప్పటికైనా తమ అధినేత వాస్తవానికి దగ్గరగా ఉన్న ఫిగర్ ని నినాదంగా పెట్టుకొని ప్రజల్లోకి వెళితే కచ్చితంగా తమ పార్టీ విజయం సాధిస్తుందని తమ పార్టీకి ఉన్న 40 లక్షల ఓట్ బ్యాంకు అది అలానే ఉంటుందని దానికి తోడు మరి కాస్త కష్టపడితే కచ్చితంగా 110 స్థానాలతో ఈసారి గట్టిగా అభిప్రాయంలో వైసీపీ శ్రేణులు ఉన్నాయి

# అంబటి అవుట్.. ఆళ్ల ఇన్..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 29: ఏపీలో మరో మంత్రి సీటును జగన్ చించేశారు. ఇప్పటికే గుడివాడ అమర్నాథ్ ను గాలిలో పెట్టారు. గుమ్మనూరు జయరామ్ ను పొమ్మన లేక పొగ పెట్టారు.ఇప్పుడు ఆ వంతు అంబటి రాంబాబుకు వచ్చింది. ఈసారి ఆయనకు సత్తెనపల్లి టిక్కెట్ లేదని తెలుస్తోంది. ఆయన తప్పించి సోదరుడు అంబటి మురళికి జగన్ టికెట్ కేటాయించారు. పొన్నూరు అభ్యర్థిగా ఖరారు చేశారు. దీంతో అంబటి రాంబాబు పై వేటు వేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఈ చర్యలతో అంబటి సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.వైసీపీలో అంబటి మురళి కొనసాగుతున్నారు. కానీ ఆశావహుడు మాత్రం కాదు. అయినా సరే ఆయనకు పొన్నూరు టికెట్ ను జగన్ కట్టబెట్టారు. ఈ లెక్కన అన్నదమ్ముడు అంబటి రాంబాబుకు రెక్కలు తీసేసినట్టే కదా. ఈసారి సత్తెనపల్లిలో అంబటి రాంబాబు వెనుకబడినట్లు జగన్ గుర్తించారు. పైగా అక్కడ రాంబాబు వ్యతిరేక వర్గం స్ట్రాంగ్ గా ఉంది. ఈసారి పోటీ చేసిన ఓటమి ఖాయమని తేలుతోంది. అందుకే ఈసారి అక్కడ అభ్యర్థిని మార్చితే గాని పరిస్థితి అదుపులోకి రాదని జగన్ భావించారు. అందుకే అక్కడ అనూహ్యంగా ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఖరారు చేసినట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. ఈ హామీ తోనే ఆయన వైసీపీలో తిరిగి చేరారని చెబుతున్నారు. మంగళగిరిలో బీసీ అభ్యర్థికి సపోర్ట్ చేసి.. సత్తెనపల్లి లేదా గుంటూరు పార్లమెంట్ స్థానం తీసుకోవాలని ఆళ్ల రామకృష్ణారెడ్డికి జగన్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే తనకు సత్తెనపల్లి కావాలని



కోరినట్లు తెలుస్తోంది. దీంతో అంబటి సోదరుడు మురళిని పొన్నూరుకు పంపించి.. ఇక్కడ ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఖరారు చేశారు.

అయితే సత్తెనపల్లి టిక్కెట్ తనదేనని అంబటి రాంబాబు భావిస్తున్నారు. అప్పుడే ప్రచారం సైతం మొదలుపెట్టారు. విన్యాసాలు సైతం ప్రారంభించారు. టీ పెట్టడం, నలుగురితో టీ తాగడం, దోసెలు వేయడం వంటి వాటితో బిజీబిజీగా ఉన్నారు. కానీ జగన్ స్కెచ్ మరోలా ఉంది. తమ్ముడిని లైన్ లో పెట్టి అన్నను భలేగా పక్కతోవ పట్టించారు. ఇప్పుడు అంబటి పరిస్థితి కక్కలేరు మింగలేరు. పార్టీ విశాల ప్రయోజనాలు అన్న మాట తప్ప మరొకటి కనిపించడం లేదు. అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉంటాను అన్న మాటే ఇప్పుడు అంబటి నోట వినిపిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే అంతకుమించి ఆప్షన్ అంబటికి లేదని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

# ఉండవల్లి శ్రీదేవి తిరిగి సొంతగూటికి చేరేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 29: రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే ఉంటాయని అని చెప్తూ ఉంటారు. ఈ క్రమంలోనే జగన్ మోహన్ రెడ్డిని వదిలి వెబ్ కి వ్యతిరేకంగా పార్టీ కి వ్యతిరేకంగా ఓటు వేసి పార్టీలో నుండి సస్పెండ్ అయ్యి ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోకి వచ్చి ఇక్కడ కూడా దారుణంగా మోసపోయారు ఉండవల్లి శ్రీదేవి అనే మాట ఇప్పుడు వైసీపీ శ్రేణులతో పాటు తెలుగుదేశం శ్రేణులలో కూడా చాలా గట్టిగా వినిపిస్తుంది.అయితే ఇప్పుడు ఆమె అడుగులు ఎటు ఉన్నాయి.ఆమె అపాయింట్మెంట్ జగన్ కోరుకుంటున్నారా..? కోరుకుంటే ఏం అడగబోతున్నారు..? ఇక జగన్ మోహన్ రెడ్డి రెస్పాన్స్ ఈ విషయంలో ఎలా ఉంది%ొా%? ఈ విషయాలన్నీ ఇప్పుడు తెలుస్తుంది ప్రయత్నం చేద్దాం.అయితే పార్టీ నుంచి బయట రావడం వేరు వచ్చాక మాట్లాడే మాటలు వేరు. అయితే ఉండవల్లి శ్రీదేవి వైసీపీ పార్టీ ని వదిలి వెళ్ళినపుడు జగన్ మోహన్ రెడ్డిని చాలా మాటలు అన్నారు. మరి ఇప్పుడు జగన్ ఎలా రియాక్ట్ అవుతరో ఇప్పుడు తెలుసుకుందాం.. విషయంలోకి వెళితే ఉండవల్లి శ్రీదేవికి టీడీపీ టికెట్ ఇస్తుందా అంటే ఇవ్వదు అని చెప్పాలి. ఒకవేళ ఇస్తే ఆమె కోరుకున్న నియోజకవర్గంతో పాటు ఆ చుట్టుపక్కల నియోజకవర్గంలో ఇచ్చే అవకాశాలు కొంచెం కూడా కనిపించడం లేదు. ఎందుకంటే ఆమె తాటికొండకు మాజీ ఎమ్మెల్యే.



# బ్రహ్మాస్త్రాలు సిద్ధం చేసిన సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 29:

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మిగిలిన వారితో పోలిస్తే వైసీపీ దూకుడు మీదుంది. అభ్యర్థుల మార్పు చేర్పులు, వారి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, మేనిఫెస్టో పనులు%ొా% ఏది చూసుకున్నా, ఎలా చూసుకున్నా వైసీపీ దూకుడుమీదే ఉంది.గెలవడానికి ఉపయోగపడే ఏ చిన్న విషయాన్ని వదులుకోవడం లేదు.. గెలుపుకు అడ్డొచ్చే ఏ విషయాన్ని లైట్ తీసుకోవడం! ఈ క్రమంలో తాజాగా వచ్చే ఎన్నికల్లో ఇవ్వబోయే హామీలపై జగన్ కసరత్తులు పూర్తయ్యాయని తెలుస్తుంది.

ఇప్పటికే సిద్ధం సభలతో హోరెత్తించేస్తున్నారు వైఎస్ జగన్. ఇవి కార్యకర్తలను సిద్ధం చేయడానికి నిర్వహిస్తున్న సభలు అని చెబుతున్నా%ొా% ప్రచార సభలను మించి వీటికి హాజరు ఉంటుంది. దీంతో.. ఏపీలో సిద్ధం సభలు పొలిటికల్ గా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. ఈ క్రమంలో చివరిగా మార్చి 3న జరిగే సిద్ధం సభకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయని అంటున్నారు. ఇక సిద్ధం సభలకు సంబంధించిన ఆఖరి సభ కావడంతో ఇక్కడ రీసౌండ్ మోతెక్కిపోవాలని వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.

మిగతాది 2లో...

## ఎమ్మెల్యే ఆర్థర్..శాప్ చైర్మన్ బైరెడ్డి మధ్య

# భగ్గుమన్న విభేదాలు..

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఫిబ్రవరి 29:

నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మధ్య తరచూగా గొడవలు జరుగుతుండటం తెలిసిందే.ఒకరిపై ఒకరు పై చేయి సాధించేలా ఇద్దరు నేతలు ఎవరికి వారు నంద్యాల జిల్లాలో కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఇద్దరి కలిసి ఏదైనా సమావేశంలో పాల్గొన్నారంటే మాములు రచ్చ ఉండదు. వారిద్దరి అనుచరులు కొట్టుకున్నా సందర్భాలు అనేకం. ఇద్దరి నేతల గొడవలపై హై కమాండ్ సీరియస్‌గా కూడా తీసుకుంది. అయితే కొన్ని రోజుల పాటు ఈ ఘర్షణలకు స్వస్తి పలికారు. కానీ ఇద్దరి నేతల అనుచరులు మాత్రం అడపా, దడపా దాడులకు తెగబడుతుండటం తెలిసిందే.





నంద్యాల జిల్లాలోని పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో వైసీపీలో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి వర్గీయుల మధ్య గొడవ మరోసారి రచ్చకెక్కింది. ఎమ్మెల్యే ఆర్థర్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమణపై సిద్ధార్థ రెడ్డి వర్గీయులు దాడి చేశారు. పోలీసుల రంగ ప్రవేశంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. దేవాలయ ప్రతిష్ఠకు వెళ్లిన సందర్భంగా ఇరువర్గాల మధ్య ఈ ఘర్షణ జరిగింది. సిద్ధార్థ రెడ్డి వర్గం రావడం లేదని, ఎమ్మెల్యే ఆర్థర్‌ను పోలీసులు తొలుత రమ్మని చెప్పారు. అయితే ఎమ్మెల్యే కార్యక్రమానికి వెళ్లాక ఆలయానికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఆయన అనుచరులు ఒక్కసారిగా చేరుకున్నారు. ఆర్థర్ అనుచరుడు రమణ ఎమ్మెల్యేకు అనుకూలంగా నినాదాలు చేశాడు. ఇది నచ్చని సిద్ధార్థ రెడ్డి అనుచరులు ఆర్థర్ ముందే మూకుమ్మడిగా దాడి చేశారు. పోలీసుల తీరుపై, సిద్ధార్థ రెడ్డి వర్గంపై ఎమ్మెల్యే ఆర్థర్ నంద్యాల ఎస్పీకి ఫోన్లో ఫిర్యాదు చేశారు. ఫొటోలు , వీడియోలు తీస్తున్న ఓ విలేకరి సెల్ ఫోన్‌ను సిద్ధార్థ రెడ్డి వర్గీయులు లాక్కుని దాడి చేశారు.

## బ్రహ్మాస్త్రాలు సిద్ధం చేసిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 29:

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మిగిలిన వారితో పోలిస్తే వైసీపీ దూకుడు మీదుంది. అభ్యర్థుల మార్పు చేర్పులు, వారి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, మేనిఫెస్టో పనులు%ొా% ఏది చూసుకున్నా, ఎలా చూసుకున్నా వైసీపీ దూకుడుమీదే ఉంది.గెలవడానికి ఉపయోగపడే ఏ చిన్న విషయాన్ని వదులుకోవడం లేదు.. గెలుపుకు అడ్డొచ్చే ఏ విషయాన్ని లైట్ తీసుకోవడం! ఈ క్రమంలో తాజాగా వచ్చే ఎన్నికల్లో ఇవ్వబోయే హామీలపై జగన్ కసరత్తులు పూర్తయ్యాయని తెలుస్తుంది.

ఇప్పటికే సిద్ధం సభలతో హోరెత్తించేస్తున్నారు వైఎస్ జగన్. ఇవి కార్యకర్తలను సిద్ధం చేయడానికి నిర్వహిస్తున్న సభలు అని చెబుతున్నా%ొా% ప్రచార సభలను మించి వీటికి హాజరు ఉంటుంది. దీంతో.. ఏపీలో సిద్ధం సభలు పొలిటికల్ గా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. ఈ క్రమంలో చివరిగా మార్చి 3న జరిగే సిద్ధం సభకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయని అంటున్నారు. ఇక సిద్ధం సభలకు సంబంధించిన ఆఖరి సభ కావడంతో ఇక్కడ రీసౌండ్ మోతెక్కిపోవాలని వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.

ఆ సంగతి అలా ఉంటే%ొా% గత ఎన్నికల్లో వైసీపీ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. 175 స్థానాల్లోనూ 151 స్థానాల్లో జెండా ఎగరేసింది. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ గ్రాండ్ విక్టరీకి జగన్ పాదయాత్ర ఎంత మేలు చేసిందో%ొా% అదేస్థాయిలో సామాన్యుడి కష్టాన్ని అర్థం చేసుకుని అందుబాటులోకి తీసుకొచ్చిన పథకాలూ అంతే మేలు చేశాయనే చెప్పాలి. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో సుమారు 90శాతం హామీలను వైసీపీ సర్కార్ అమలు చేసిందని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మరో రెండు మూడు కొత్త పథకాలతో వచ్చే ఎన్నికల బరిలోకి దిగాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి గత ఎన్నికల హామీల్లో%ొా% పెన్షన్ ను మూడు వేలకు తీసుకెళ్తానని జగన్ హామీ ఇచ్చారు. ఇచ్చినట్లుగానే ఈ ఏడాది జనవరి 1 న 3 వేల రూపాయలు పెన్షన్ అందించారు. ఇదే సమయంలో మరోసారి కూడా ఈ దిశగా హామీ ఉండొచ్చని అంటున్నారు. ఇందులో భాగంగా వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ ను నాలుగు వేలకు పెంచుతామని వైసీపీ హామీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది.

ఇదే సమయంలో మరో కీలక హామీని కూడా జగన్ తన అంబులపొదిలో నుంచి తీసి వదలబోతున్నారని అంటున్నారు. అదే%ొా% "రైతు రుణ మాఫీ"! సీలింగ్ ఎంత అనే విషయంపై ఇంకా క్లారిటీ రానప్పటికీ.. ఈ హామీ మాత్రం ఇవ్వడం కన్ ఫాం అని అంటున్నారు. ప్రస్తుతానికి ఈ హామీకి సంబంధించిన ఆర్థిక పరిస్థితులపై జగన్ %ఁ% కో లెక్కలు గడుతున్నారన్ని అంటున్నారు. ఈ హామీ కూడా జగన్ ప్రకటిస్తే%ొా% ఇక వార్ వన్ సైడ్ అనే మాటలు వినిపిస్తున్నాయి! కాగా%ొా% రైతు రుణ మాఫీ అనే హామీని ఇచ్చి 2014 ఎన్నికల్లో టీడీపీ లబ్ధి పొందింది! అయితే ఆ హామీ అమలుపై బాబు చూపిన అశ్రద్ధ, నిర్లక్ష్యం ప్రభావం 2019 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిన సంగతి తెలిసిందే! ఈ సమయంలో ఆ పథకం సాధ్యాసాధ్యాలపై ఒక క్లారిటీకి వచ్చిన అనంతరం సీలింగ్ లక్షా, రెండు లక్షలా, మొత్తమా అనే విషయాలపై ఒక స్పష్టత రానుందని తెలుస్తుంది!

## మునిసిపల్ స్థలం అన్యాక్రాంతంపై

# కౌన్సిల్లో రగడ.

**-తాను మున్సిపాలిటీ నుండి ఒక్క రూపాయి లంచం తిన్నట్లు నిరూపిస్తే దేనికయినా సిద్ధం.**

**- మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:

నంద్యాల పట్టణంలో సర్వే నెం 2313/1 లో విస్తీర్ణం 14.42 సెంట్లు మునిసిపాలిటీ కలిగి ఉంది. నంద్యాల మున్సిపల్ భూమి దాదాపుగా 50 కోట్లు విలువగల భూమి. దానిలో 2.40 సెంట్ల స్థలాన్ని 43 ప్లాట్లుగా విభజించి ప్రభుత్వ భూమిని బినామిలతో 8 మందికి రిజిస్టర్ చేసినారని దీని వెనక మున్సిపల్ అధికారులు, సబ్ రీజిస్ట్రార్ల పాత్ర ఉందని మున్సిపల్ కౌన్సిల్లో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన గురువారం జరిగింది. అజెండా చదివిన వెంటనే దానికి ఆమోదం తెలిపిన తర్వాత మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె వివరణ ఇచ్చారు. తాను మునిసిపల్ నిధులలో ఎటువంటి గోల్మాల్ చేయలేదని, తన నిజాయితీని శంకించాల్సిన అవసరం లేదని, తాను అవినీతికి పాల్పడి ఉంటే ఎంతదాకా అయినా సిద్ధంగా ఉన్నానని కౌన్సిల్ సాక్షిగా తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ తన వద్ద అన్ని ఆధారాలున్నాయని, 2022వ సంవత్సరంలో ఒక వ్యక్తి హైకోర్టు ఆర్డర్ తెచ్చుకొని,

జిపి చేసుకుంటుంటే మున్సిపల్ అధికారులు నిద్రపోతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు కోర్టుకు ఎందుకు నివేదించి అక్రమ రిజిస్టర్ లను ఆపలేకపోయారని ప్రశ్నించారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ శ్యాంసుందర్లాల్ మాట్లాడుతూ అసలు హైకోర్టు ఆర్డర్ ఏముంది ? మున్సిపల్ అధికారులు హైకోర్టుకు ఎటువంటి నివేదికలు సమర్పించారో బహిర్గతం చేయాలని ప్రశ్నించారు. 12 వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్. వైస్ చైర్మన్ పామ్ షావలి. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మహబూబ్ వలి. అధికారులను నిలదీస్తు ఛైర్ పర్సన్ మాబున్నిసాకు వివరించారు. దీనిపై ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ మామీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, నేను ఎలాంటి అవినీతి చేయలేదన్నారు. ఎవరైన చేసీ ఉంటే వారీపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమృత్ పథకం ద్వారా నంద్యాల పట్టణంలో నీటి సమస్య రాకుండా నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. ఆర్ ఓ వెంకట కృష్ణ. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. మెప్మా సీ ఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి . రెజ్వాన. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి మద్దతు పలకాలి

కందుకూరు

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకి, ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతు పలకాలని స్థానిక ప్రజలను నియోజకవర్గ పరిశీలకురాలు కే కుసుమకుమారి, ఇంటూరి సౌజన్యలు కోరారు. పట్టణంలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో మహిళా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలు కే కుసుమకుమారి, ఇంటూరి సౌజన్యలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్క దాని గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు, రాష్ట్ర, పట్టణ కమిటీల అనుబంధ సభ్యులు పాల్గొన్నారు

## కలశ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్

పట్టణంలోని శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట, నూతన రాజు గోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ వేద పండితులు వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలను అధికారులు అందజేశారు.

## రాజగోపురము కలశ ప్రతిష్ట, ధ్వజస్థంభము పునః ప్రతిష్ట

కందుకూరు

పట్టణంలో కొలువైన శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానము లో నూతన ఐదు అంతస్తుల రాజగోపురము కలశ ప్రతిష్ట, ధ్వజస్థంభము పునః ప్రతిష్ట కార్యక్రమలను వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తం పునః ప్రతిష్ట, రాజగోపురం కలిశ ప్రతిష్ట కార్యక్రమాలు, పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తం పునః ప్రతిష్ట, రాజగోపురం కలిశ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి స్కందపురి జనార్ధన స్వామినీ దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులు ఆశీర్వాదాలు తీసుకుని యాగంలో పాల్గొన్నారు. నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించుకొని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.









## ఉండవల్లి శ్రీదేవి తిరిగి సొంతగూటికి చేరేనా..?

కాని టీడీపీ ఇప్పుడు తాటికొండను తీసుకువెళ్లి శ్రవణ్ కుమార్ చేతిలో పెట్టారు. ఈ శ్రవణ్ కుమార్ గెలుస్తారా లేదా అనేది పక్కన పెడితే ఉండవల్లి శ్రీదేవి గట్టిగా మోసపోయారు అని తెలిసిపోతుంది. ఇక తాడికొండ నుంచి టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ కు మరోసారి అవకాశం ఇచ్చారు. దీంతో శ్రీదేవికి టికెట్ లేకుండా పోయింది. ఇక వేరే నియోజకవర్గంలో అయిన టికెట్టు కల్పిస్తారా అంటే గుంటూరు , కృష్ణాజిల్లాలో ఎస్సీ నియోజకవర్గంలో సీట్లు నిండిపోయాయి. గుంటూరులో వేమూరి ఎస్టి నియోజకవర్గం మీద నక్క ఆనంద్ బాబు ఉన్నారు. ఇదే జిల్లాలో పత్తిపాడు రామాంజనేయులకు కేటాయించారు. కృష్ణాజిల్లా, నందిగామ , తిరువూరు మిగతా సీట్లన్నీ కూడా నిండిపోయాయి. అయితే ప్రస్తుతం ఆమెకు ఎక్కడ సీట్ లేకపోవడంతో శ్రీదేవికి ఇది పెద్ద తలకాయ నొప్పిగా మారిపోయింది. దీంతో ఆమె వైసీపీ కి వెళ్దామని ఆమె సపోర్టుగా ఉండే అనుచరులు కొంతమంది చెబుతున్నారు. ఎందుకంటే తాటికొండకు వైసీపీ ఇంకా అభ్యర్థిని ఎంపిక చేయలేదు. మళ్లీ వైసీపీకి వెళ్లి ప్రయత్నాలు చేసుకుందాం టికెట్ గురించి అడుగుదాం.. అనవసరంగా వచ్చాం అని ఒక క్షమాపణ చెప్పడం లేదా డిస్కషన్ చేద్దామని ఆమె అనుచరులు చెబుతున్నట్టుగా సమాచారం.

ఎందుకంటే ఒకప్పుడు బొత్స సత్యనారాయణ విపరీతంగా జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలో ఆన్ రికార్డ్ బయట మీడియాలో ఆన్ రికార్డు లో తిట్టిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కాని ఆయనే ప్రస్తుతం వైసీపీలో బిగ్గెస్ట్ లీడర్ గా ఉన్నారు. ఆయన ఇష్టం వచ్చినట్లుగా జగన్మోహన్ రెడ్డిని తిట్టిన చరిత్ర కూడా ఉంది. అలాంటి వ్యక్తి ఇప్పుడు వైసీపీలో కొనసాగుతున్నప్పుడు ఇక ఇప్పుడు నేను కూడా వెళ్తే తప్పేంటి అని ఆలోచనలో ఉండవల్లి శ్రీదేవి ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే తాడేపల్లి కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని కలవడం కోసం ఈమె ప్రయత్నాలు చేస్తున్నారు అనే మాట గట్టిగానే వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన లేకపోయినా తెలుగుదేశం పార్టీ తనకు ద్రోహం చేసిందని మళ్లీ జగన్ మోహన్ రెడ్డి వద్దకు వెళ్లేటువంటి అవకాశాలు ఉంటే చూడమని ఆమె అనుచరులు ఆమెకు సలహాలు ఇస్తున్నారని సమాచారం. మరి ఈ విషయంపై మీకున్న రాజకీయ అనుభవాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి

# వైద్యం నిల్-పైసా వసూల్ ఫుల్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
రోగుల రక్తాన్ని జలగల్ల పీల్చుకొని తాగుతున్న ప్రైవేట్ హాస్పిటల్ పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు.అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం అవుతాంఅధికారులను హెచ్చరించిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు అన్నారు.ఈ సందర్భంగా స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రం అయినా తర్వాత ప్రైవేట్ హాస్పిటల్ పూటకు ఒకటి రోజుకొకటి పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నాయని ఆరోపించారు.అయితే వైద్యాశాఖ అధికారులు కూడా ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకున్నా ఇష్టమొచ్చినట్టు అనుమతులు ఇస్తున్నారని వారన్నారు.ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు కనీసం మౌలిక సదుపాయాలలో భాగంగా పార్కింగ్ ప్లేస్ లేకుండా, ల్యాబ్ లు సక్రమంగా లేకుండా, హాస్పిటల్స్ కు కావాల్సిన పరికరాలు అరకొర ఏర్పాటు చేసుకొని హాస్పిటల్స్ నిర్వహణ చేస్తూ, డాక్టర్ ఫీజు పేరుతో, ఆపరేషన్ పేరుతో, ఓపి పేరుతో ఇంకా అనేక రకాల టెస్టులపేరుతో రోగుల నుండి ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు దోచుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు.కావున అధికారులు నిద్ర మత్తు, మామూళ్ళ మత్తు వదిలి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి,విచ్చల విడిగా దోపిడీ చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష




ఉద్యమాలకు ఆధ్వర్యంలో సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు, నాయకులు ఎర్రిస్వామి, చరన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి స్కిల్డ్ సెమిస్కిల్డ్ వేతనాలు వర్తింపచేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
నంద్యాల పట్టణంలో దాదాపుగా 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ లాంటి విభాగాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ ఏడు ప్రకారం గుర్తింపచేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డికి మున్సిపల్ కార్మికులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ. నంద్యాల పట్టణంలో అన్ని రకాలుగా అర్హతలు జీవో నెంబర్ ఏడు ప్రకారం కలిగిన 22 మంది కార్మికులు ఉన్నారు. గతంలో అన్ని రకాల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఆప్కాస్ కి వీళ్ళ వివరాలను పంపించే సందర్భంలో గత మున్సిపల్ కమిషనర్ బదిలీ అయినారు. ఆ ఫైల్ పెండింగ్లో ఉంది. కనుక మీరు వెంటనే మళ్ళీ అర్హులైన 22 మంది వర్కర్స్ ను స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇచ్చే లాగున రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కరాచారి, రామకృష్ణ ,పవన్ ,కరిముల్లా లతోపాటు మరి కొంతమంది నాయకులు పాల్గొనడం జరిగింది

# అత్యంత భక్తిశ్రద్ధలతో బృందావనంలో 108వ శ్రీ లక్ష్మి నారాయణ మహా యజ్ఞం.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 29:
సమాజంలో భక్తి భావనను వ్యాప్తి చేయడమే లక్ష్యంగా కర్నూలు పట్టణంలో వెలసిన శ్రీ గోదాగోకులం నేతృత్వంలో ఈ భూమి మీద దేశ విదేశాలలో వెలసిన 106 దివ్య క్షేత్రాలలో శ్రీ లక్ష్మీ నారాయణ మహా యజ్ఞాలు పూర్తిచేసుకుని, పాలకడలికి ప్రతీకగా 107వ శ్రీ లక్ష్మీ నారాయణ మహా యజ్ఞం పూరీ జగన్నాథ్ క్షేత్రంలో, పరమ పదానికి ప్రతీకగా 108వ శ్రీ లక్ష్మీ నారాయణ మహా యజ్ఞం పరవాసుదేవునికి వైకుంఠం కన్నా అత్యంత ప్రీతికరమైన, శ్రీకృష్ణ పరమాత్మ అవతరించి, నడయాడి, అనేక లీలలు ప్రదర్శించిన బృందావన క్షేత్రంలో, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1008 మంది భక్తులతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 24న ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నారాయణ మహా యజ్ఞం 6 రోజులపాటు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష్య పర్యవేక్షణలో చతుర్వేద పరాయణులైన ప్రధాన యాజ్ఞికులు శ్రీమాన్ సముద్రాల శ్రీమన్నారాయణాచార్య స్వామి నేతృత్వంలో యాజ్ఞిక బృందం మొదటి రోజు ఉదయం, విష్వక్సేనేష్ఠి , సాయంత్రం అంకురార్పణ, రెండవరోజు సంతాన వేణుగోపాల హోమం, మూడవ రోజు వైభవేష్ఠి, నాలుగవ రోజు సుదర్శనేష్ఠి, ఐదవ రోజు శ్రీ లక్ష్మీ నారాయణేష్ఠి, ఆరవ రోజు శ్రీసూక్త హోమం, మహా పూర్ణాహుతి, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ సమాజంలో శాంతి సుస్థిరతలు ఏర్పడి, సనాతన ధర్మం వర్థిల్లాలని అందరి హృదయాలలో భక్తి చైతన్యం వెల్లి విరియాలనే ఏకైక సంకల్పంతో ఈ కార్యక్రమం 2014వ సంవత్సరం ప్రారంభించబడి, నేటితో పూర్తయిందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిచే ప్రతిరోజు "భాగవతం - శ్రీకృష్ణ లీలలు" అనే అంశంపై ప్రతిరోజు భాగవత ప్రవచనం, రుక్మిణీ కళ్యాణం, గోవింద పట్టాభిషేకం, తెప్పోత్సవంతో పాటు, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సముద్రాల మాధవీ రామానుజన్ తమ శిష్య బృందంతో "శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ జీయరుల వైభవం" అనే నృత్య రూపకాన్ని అత్యంత నయన మనోహరంగా



నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ప్రపన్న రాఘవ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ పరమాత్మానంద గిరి స్వామి, శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామి, శ్రీ లక్ష్మీ నారాయణ మహా యజ్ఞం కార్యక్రమ నిర్వాహకులు మరియు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజుతో పాటు గోదాగోకులం పరివారం, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేత కు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పత్రిక అందచేత.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
మహాశివరాత్రి బ్రహ్మోత్సవ తెప్పోత్సవ ఉభయదాతలు అయిన నంద్యాల పట్టణానికి చెందిన ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేత అవ్వారు గౌరినాథ్, వారి సతీమణి సరస్వతి దంపతులకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది దేవస్థానం



ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆలయ ప్రధాన వేద పండితులు రవిశంకర్ అవధాని పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు కలిసి ఏజీఎం జువెలర్స్ అధినేత అవ్వారు గౌరీనా దంపతులకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పత్రికలను అందజేసి తప్పకుండా రావాలని ఆహ్వానించారు. అదేవిధంగా కళ్యాణం ఉభయదాతలు లక్కనబోయిన వెంకట ప్రసాద్, ధాన్యదాతలు ఎన్ హెచ్ శంకర్ రెడ్డి, ఉత్సవ భద్రతను పర్యవేక్షణ చేసే నంద్యాల డీఎస్పీ రవీంద్ర నాథ్ రెడ్డి, తదితరులకు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందజేసిన ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, వేదపండితులు, ఏఈఓ..



## భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:
నంద్యాల 2023 సంవత్సరం నూతనంగా ప్రారంభించిన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగినది. సైన్స్ పట్ల అవగాహనను, సైన్స్ కి సంబంధించిన ప్రాజెక్ట్స్ పిల్లలతో చేపించారు.ఇందులో ముఖ్య అతిధిగా రాయలసీమ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజీ సెక్రెటరియన్, మరియు భారతి గ్రూప్ అఫ్ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావు మరియు భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అనిత ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు భారతి విద్యా సంస్థల చైర్మన్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక మంచి సైంటిస్ట్ మరియు ఒక మంచి ప్రయోజకుడిగా ఎదగాలి, ఒక మంచి గొప్ప స్థాయికి చేరాలని మాట్లాడారు, అలాగే పిల్లలందరి భవిషత్తుకు ఏ కష్టం వొచ్చిన మీకు మేము ఉన్నామంటూ పిల్లల తల్లితండ్రులకు, పిల్లలకు ఒక ధైర్యాని ఇచ్చారు.



## నంద్యాల జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేయాలన్న, లేదా మాట్లాడాలి అనుకున్న 9154987020 సంప్రదించండి.


-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
నంద్యాల జిల్లా ప్రజలు పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, సీసీ సి సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నెంబర్కు ఫోన్ చేసి, లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధృవపత్రమును వాట్సాప్ ద్వారా తెలియజేయవ చ్చును. ఆన్లైన్ మోసాలకు సంబంధించి, జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి, లోన్ యాప్లలో మోసపోయిన, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నెంబర్ కు , లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్సైట్లో గాని, జిల్లా సైబర్ క్రైమ్ విభాగానికి సంబంధించి 9154987034 నంబర్ గాని ఫోన్ చేసి సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.



## మహానంది ఎంపీడీవోగా ఏవో శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 29:
మహానంది ఎంపీడీవోగా ఏవో శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివ నాగజ్యోతి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మహానంది ఎంపీడీవో గా ఆయనని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహానంది మండలంలో ప్రజలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలు సహకరించాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పలువురికి ఆహ్వానం.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 29:
మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా పలువురికి ఆహ్వాన పత్రికలను అందజేశారు.గురువారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి,వేద పండితులు రవిశంకర అవధాని వెళ్ళీ మహానందీశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని,నంద్యాల డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి,కళ్యాణం ఉభయదాతలు లక్కనబోయిన వెంకటప్రసాద్, తెప్పోత్సవ ఉభయదాతలు అవ్వారు గౌరినాథ్, ధాన్యదాతలు ఎన్ హెచ్ శంకర్ రెడ్డి లను మహానందీశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని, ఆహ్వాన పత్రికలు అందజేసారు.అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# బాల అకాడమీ పాఠశాల - సాంఘిక సేవాకార్యక్రమాలు




ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఫిబ్రవరి 29:
నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ శ్రీ మతి మాధవీలత మాట్లాడుతూ 'మానవసేవ %--% యే మాధవ సేవ' అనగా మానవులకు సేవచేయడము అంటే భగవంతునికి సేవ చేయడమే అనే పరమార్థంతో మా పాఠశాల చిన్నారులు అందరూ కలిసి తమ వంతుగా పండ్లులను, వస్త్రాలను, మరియు ఆర్థికంగా కొంత డబ్బులను పోగుచేసుకొని అనాధులయిన పిల్లలకు, వృద్ధులకు మరియు వికలాంగులకు తమ వంతుగా పంపిణీ చేయడము జరిగినది. ఈలాంటి సాంఘిక సేవ కార్యక్రమాలలో పాఠశాల చిన్నారులు ఆసక్తికరంగా పాల్గొనడము చాలా అభినందించవలసిన విషయము అని




తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత, పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన తల్లితండ్రులకు యాజమాన్యం వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ఇంతియాజ్ అహ్మద్.





ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఫిబ్రవరి 29:
వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు.ఆ పార్టీ తరపున కర్నూలు నుంచి ఇంతియాజ్ పోటీ చేయనున్నట్లు తెలిసింది.

కర్నూలు బరిలో మాజీ ఐఏఎస్

సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఊహించని విధంగా కొత్త అభ్యర్థులు తెరపైకి వస్తున్నారు. అలాగే కర్నూలు వైసీపీ అభ్యర్థిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ బరిలో దిగనున్నారు. వైసీపీ అధిష్టానం నుంచి ఆయనకు గ్రీన్ సిగ్నల్ రావడంతో వెంటనే ఆయన వీఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తును ప్రభుత్వం ఆఘమేఘాలపై ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఆయన సెర్ఫ్ సీఈవోగా ఉన్నారు. కర్నూలు నుంచి ఆయన బరిలో దిగనున్నట్లు సమాచారం. ఆయన అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే సర్వీస్కు రాజీనామా చేశారు. ఐఏఎస్ అధికారిగా ఇంతియాజ్ కృష్ణా జిల్లా కలెక్టర్ గా పనిచేశారు, ప్రస్తుతం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శిగా, సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇంకా నాలుగు సంవత్సరాలు ఉంది. అయినా రాజకీయ భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని తన ఉద్యోగానికి ఇంతియాజ్ అహ్మద్ రాజీనామా చేశారు. కర్నూలు జిల్లాకే చెందిన ఇంతియాజ్ కు స్థానికత కలిసిరానుంది. అయితే ఆయన ఎంపీగా బరిలో దిగుతారా లేక ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా అన్నది తేలాల్సి ఉంది. వైసీపీలో చేరనున్నారని... పార్టీ టిక్కెట్ కన్ఫార్మ్ చేసిందని తెలిసింది కానీ ఆయన ఎంపీగా పోటీచేస్తారా లేక ఎమ్మెల్యేగా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ వైసీపీకి రాజీనామా చేయడంతో ఆ టిక్కెట్ ఖాళీగా ఉంది. అలాగే కర్నూలులోనూ ముస్లిం సామాజిక వర్గానికే చెందిన హాఫీజ్ ఖాన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనపైనా వివిధ ఆరోపణలు ఉన్న నేపథ్యంలో జగన్ ఈసారి అభ్యర్థిని మార్చనున్నారన్న ప్రచారం సాగింది. దీంతో ఇంతియాజ్ అహ్మద్ కర్నూలు ఎమ్మెల్యేగానే పోటీ చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కర్నూలు సిటీలో ముస్లీం ఓట్లు గెలుపోటములను ప్రభావం చూపనున్న నేపథ్యంలో అదే సామాజికవర్గానికి చెందిన ఇంతియాజ్ అహ్మద్ కు టిక్కెట్ కేటాయిస్తాని జోరుగా ప్రచారం జరుగుతోంది. అటు తెలుగుదేశం పార్టీ నుంచి టీజీ భరత్ మరోసారి పోటీ చేయనున్నారు, ఇప్పటికే తొలిజాబితాలో ఆయన పేరు సైతం ప్రకటించింది. ఒకవేళ ఆయన్ను కర్నూలు ఎంపీగా బరిలో దింపే అవకాశాలు కూడా ఉన్నాయి. సిట్టింగ్ ఎంపీ సంజీవ్ కుమార్ వైసీపీకి రాజీనామా చేయడంతోపాటు జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీ వర్గాల ఓట్లు జగన్ గాలం వేయాలనుకుంటే ఇంతియాజ్ అహ్మద్ ను ఎంపీ అభ్యర్థిగానూ బరిలో దింపే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

# మరోసారి వైసిపి అధికారంలోకి మీ ఆస్తులు సీఎం జగన్ చేతిలోకి.

## -ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలంటే బిజెపి కె సాధ్యం.

## -ఉత్తరప్రదేశ్ గుజరాత్,యూపిలా అభివృద్ధి చేసి చూపిస్తాం.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
రాష్ట్రంలో మరోసారి వైసిపి పార్టీ అధికారంలోకి వస్తే మీ ఆస్తులకు వారసుడు జగన్ మోహన్ రెడ్డి అవుతారని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులు ప్రజా పోరు యాత్రకు శ్రీకారం చుట్టారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో చేపట్టిన ప్రజా పోరు యాత్ర నేటితో ముగిసింది.తొమ్మిది రోజులు ఉదయం,సాయంత్రం బిజెపి చేపట్టిన,చేసిన పథకాలు,అభివృద్ధి ప్రజలకు తెలియజేశారు.నంద్యాల మండలంలోని కానాల, రైతునగర్ ,నూనె పల్లి,ప్రభుత్వ ఆసుపత్రి,సాయిబాబా నగర్ ప్రాంతాల్లో ప్రజా పోరు యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మరో సారి అధికారంలోకి వస్తే మీ ఆస్తులకు జగన్ మోహన్ రెడ్డి వారసులు అవుతారని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని అన్నారు.రాష్ట్రంలో బిజెపి నీ ఆశీర్వదిస్తే బీహార్,ఉత్తర ప్రదేశ్ లా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో యూరియా,దియేపి ధరలు రైతులకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. వరి కి మద్దతు ధర కల్పించారన్నారు.రైతులకు క్రెడిట్ కార్డు,అత్యాధునిక పరికరాలు డ్రోన్లు ఏర్పాటుచేశారు అన్నారు.బనగాన పల్లెలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు బిజెపి కె దక్కుతుందని అన్నారు.విత్తనాలు,ఎరువులు,మందులు నకిలిలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. సండే ఎమ్మెల్యే మా కొద్దని ఒక ఓటరు లెటర్ ద్వారా అభిప్రాయం చెప్పాడని గుర్తుచేశారు.విశ్వకర్మ యోజన పథకం చేతి వృత్తులు వారికోసం బిజెపి ప్రభుత్వం క్యాలెండర్ లు ముద్రిస్తే నంద్యాల లోని వైసిపి వార్డ్ ఇంచార్జీ లు రాష్ట్ర ప్రభుత్వ పడకాలు అంటూ బిజెపి క్యాలెండరు చూపిస్తున్నారని అన్నారు.ఒకసారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి రెడ్డి,మేడా మురళీధర్,రమణా రెడ్డి,మోహన్ రెడ్డి,గురు బ్రహ్మ,రామకృష్ణా రెడ్డి,స్వాతి,అరుణ, వాణి,మాధురి తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్ర పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..ఈవో

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 29:
మహానంది క్షేత్ర పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు తోపుడు బండ్ల యజమానులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మహానంది దేవస్థానం పరిధిలోగల షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు మరియు తోపుడు బండ్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా, శివరాత్రి ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఉండేందుకు వ్యాపారస్తులు తమ తమ షాపులు యందు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాపార షాపుల యందు ధరల పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు.భక్తులతో యాత్రికులతో గౌరవప్రదంగా మాట్లాడాలని, అందరం కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.





# సీఎం జగన్మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా పర్యటన ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ .

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 29:
మార్చి 4న నంద్యాల జిల్లాలోని బనగానపల్లిలో 22 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంబించనున్న సందర్భంగా సభాస్థలి ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు తో కలసి జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి ఫిబ్రవరి 29న గురువారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు.
జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలకు అనువుగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండే విదంగా ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. అనంతరం పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్ కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ తోపాటు బనగానపల్లి ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి,పలువురు జిల్లా అదికారులు.సంబందిత పోలీసు అదికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి.

## -అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 29:-
మార్చి 1వ తేదీ నుంచి11వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రతి భక్తుడు స్వామిఅమ్మవార్ల దర్శనం చేసుకుని సంతృప్తికరంగా వెళ్ళే రీతిలో సౌకర్యాలు కల్పించేందుకు దేవస్థానం, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్కుమార్ రెడ్డి సూచించారు. గురువారం ఉదయం కమాండ్ కంట్రోల్ రూములో శివరాత్రి ఉత్సవాలపై భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై నోడల్ అధికారులో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర అజాద్, శ్రీశైల దర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధి కారి డి. పెద్దిరాజులతో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల మహాక్షేత్రానికి దాదాపు 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా స్వామిఅమ్మవార్ల దర్శనాలు చేసుకుని వెళ్లే రీతిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని మొదటి కో ఆర్డినేషన్ సమావేశంలో అధికారులకు నిర్ధేశించామని, ఈ మేరకు ఆయా ఏర్పాట్లపై సమీక్షించి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. ప్రధానంగా వెంకటాపురం నుంచి శ్రీశైలమునకు దాదాపు 2 లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే అవకాశం వున్నందున మార్గమధ్యములో 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. అలాగే వృద్ధులు, పిల్లలు, పాదయాత్రలో ఇబ్బందులు పడకుండా సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. భీముని కొలను నుంచి కైలాసద్వారం వరకు మరింత జాగ్రత్తగా ఉండి, వైద్యసేవలను అందించాలన్నారు. క్షేత్రపరిధిలో భక్తులు అత్యవసరం వైద్యానికి గురైనప్పుడు 108 అంబులెన్సులతో పాటు బైక్ అంబులెన్సులను ఏర్పాటు చేసుకోవాలని డిఎం. అండ్ హెచ్ఓను ఆదేశించారు.క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారివారిని సూచించారు. తెలంగాణా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పతిష్ఠ ప్రణాళికలతో పార్కింగ్ చేసుకుని తిరిగి వెళ్ళేందుకు సూచిక బోర్డులతో పాటు తగు సూచనలను జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సమాచారం నిమిత్తం హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి తగు సమాచారాన్ని భక్తులకు తెలపాలన్నారు. శ్రీశైల క్షేత్రపరిధిలో 13 జోన్లుగా విభజించి పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నామని, ఇందుకు సంబంధించి ప్రతీరోజు 400 మంది పారిశుద్ధ్య సిబ్బందితో, 8వ తేది నుంచి 11వ తేదీ వరకు 1000 మంది శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చెత్తా చెదారం వుండకుండా పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓ, డిప్యూటీ సీఈఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న చెక్పోస్టులను మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఎలాంటి రుసుము తీసుకోకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. హాటకేశ్వరం సమీపంలో ఉన్న దుకాణాలను మార్పు చేయాలని ఆదేశించారు. అన్నీ ప్రాంతాలలో దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించాలని మలేరియా అధికారులను సూచించారు. దేవస్థానం నుంచి అనుమతి పొందిన చిరువ్యాపారులు మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రభోత్సవం మరియు రథానికి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్స్ కు ధృవీకరణ పత్రాలను ఆర్అండ్ బి అధికారులను ఆదేశించారు. హొటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు అన్ని సత్రాలు, హొటళ్ళను తనిఖీ చేయాలని ఫుడ్ స్టేఫీ అధికారులను ఆదేశించారు. 6వతేదీ నుంచి 10వ తేదీవరకు డ్రై డే పాటించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరాకు అమలు చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సమకూర్చాలని ఎపీఎస్పి డీసీఎల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రద్దీకనుగుణంగా ఎటువంటి లోట్లుపాట్లు లేకుండా నిరంతరం మంచినీటి సరఫరా చేస్తుండాలన్నారు. ముఖ్యంగా శౌచాలయాలకు నిరంతరం నీటిసరఫరా ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి భక్తుల క్యూ లైన్ లు, టోల్గేట్, వలయ రహదారి ( రింగురోడ్డు) యజ్ఞవాటిక, పార్కింగు ప్రదేశాలు, మల్లమ్మ కన్నీరు ప్రాంతం. పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆత్మకూరు ఆర్డిఓ మిరియాల దాసు, అన్నిశాఖల జిల్లా అధికారులు, మార్కాపురం, దోర్నాల, తెలంగాణా, కర్ణాటక ప్రాంతాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

